

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## చేర్యాలను కమ్మేసిన పొగమంచు.. వాహనాదారుల ఇక్కట్లు



చేర్యాలలో పొగమంచుతో కమ్ముకున్న దృశ్యం

**చేర్యాల, జనవరి 2, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా శుక్రవారం ఉదయం నుండి 9గంటల వరకు మంచు కమ్ముకుంది. దీంతో జనగామ, సిద్దిపేట జాతీయ రహదారిపై వెళ్ళేవాహనాదారులు తీవ్ర ఇబ్బందులెదుర్కొన్నారు. దీంతో వాహనాదారులు లైట్లు వేసుకుని ప్రయాణం సాగించారు. మరి కొంత మంది ప్రజలు పొగ మంచు ఎక్కువగా ఉండటంతో ఇండ్లలోంచి 9గంటల వరకు బయటకు రాలేక పోయారు.

## సిఎంకు న్యూఇయర్ విషెస్ తెలిపిన అనిల్‌కుమార్



రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అనిల్‌కుమార్

**పటాన్‌చెరు, జనవరి 2, ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టీపీసీసీ ఉపా ధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధం గా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని గాలి అనిల్ కుమార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ట్రేస్మా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

### రెవెన్యూశాఖపై గౌరవం, నమ్మకం పెరిగేలా

# ప్రజలకు సేవ చేయాలి

### సిద్దిపేట కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రెవెన్యూశాఖపై గౌరవం, నమ్మకం మరింత పెరిగేలా ప్రజలకు సేవ చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం తెలంగాణ రెవెన్యూ ట్రేస్మా ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ట్రేస్మా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, చిన్నకోడూరు తహసీల్దార్ సలీం, డిప్యూటీ తహసీల్దార్ రాజేశం, ట్రేస్మా నాయకులు అబ్దుల్‌రహమాన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రావిణ్య

**నారాయణఖేడ్, జనవరి 2ప్రభాతవార్త:** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సంగారెడ్డి, మెదక్‌జిల్లా 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం మధ్యాహ్నం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జట్ల భాస్కర్, అసోసియేట్ అధ్యక్షులు చింత బలరాం, ప్రధాన కార్యదర్శి కోట వరప్రతాప్, ఉపాధ్యక్షులు ఆడెపు ఆంజనేయులు, గోల యాదగిరి, సంయుక్త కార్యదర్శులు బిజ్జల అరుంధతి, గోంట్యాల వెంకటేశం, గంజి జానకిరామ్, కార్యనిర్వాహక కార్యదర్శులు రుమాండ్ల వెంకటేశం, ముత్యాల సాయి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కొండి రాజు, కారంపూడి అరున్ కుమార్, మరియు పద్మశాలి కులబంధువులు పాల్గొన్నారు.

## నటుడు బలగం నారాయణ భార్యను పరామర్శించిన బాలకృష్ణ



సినీ నటుడు మురళీధర్‌గౌడ్ భార్యను పరామర్శిస్తున్న బాలకృష్ణ

**రామాయంపేట, జనవరి 2, ప్రభాతవార్త :** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం క్యాన్సర్ చికిత్స పొందుతున్న రామాయంపేట మాజీ వార్డు సభ్యురాలు ఐరన్ శశికళను పరామర్శించారు. బలగం సినిమా ఫేమ్, ప్రముఖ నటుడు మురళీధర్‌గౌడ్(నారాయణ) భార్య, రామాయంపేట మాజీ వార్డుసభ్యురాలు ఐరేణి శశికళ కొంతకాలంగా హైదరాబాదులోని ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని బాలకృష్ణ అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని అక్కడి వైద్యులకు సూచించారు. అనంతరం శశికళ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచి, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. రామాయంపేట మాజీ వార్డు సభ్యురాలిగా ప్రజా సేవ చేసిన శశికళను, తన తోటి నటుడి భార్యగా భావించి బాలకృష్ణ స్వయం గా వచ్చి పరామర్శించడంపట్ల మురళీధర్‌గౌడ్, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## దళితులపై దాడిచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి

### -రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**గజ్వేల్ టౌన్, జనవరి 2 (ప్రభాతవార్త):** రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామ దళితులపై దాడిచేసిన నిందితులను అరెస్టు చేయాలని పోలీసులను, రెవెన్యూ అధికారులను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆధ్వర్యంలో అనాజీపూర్ గ్రామంలో దాడికి గురైన యాదగిరి శుక్రవారం బక్కి వెంకటయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫోన్‌చేసి దాడికి పాల్పడిన వారిని అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. బైండోవర్ పేరుతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి యాదగిరిని ఎందుకు వేధిస్తున్నారని రాయపోల్ తహసీల్దార్, ఎస్ఐలను ప్రశ్నించారు. దళితులను వేధిస్తే ఎస్సీ,ఎస్టీ కమిషన్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితుడు యాదగిరి, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, ఎస్సీ,బిసి,మైనార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ జాఫర్, గజ్వేల్ రామచంద్రం, సతీష్, చాకలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ

### * ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి * సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 2, ప్రభాతవార్త;** జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఆయిల్‌ఫామ్ సాగులో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ఆయిల్‌ఫామ్ సాగుకు అనుకూలమైన వాతావరణం ఉందని పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికిగాను జిల్లాకు 3,750 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటి వరకు 1225 ఎకరాల్లో సాగు పూర్తయిందన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించేందుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలని మండల వ్యవసాయాధికారులు, ఉద్యానవనశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలన్నారు. మండలాలవారీగా గోద్రెజ్ అగ్రోవేట్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి, సకాలంలో ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని తెలిపారు. యూరియా అమ్మకపు కేంద్రాలను మరింత పెంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రద్దీ లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా స్టాక్ అయిపోకముందే, ముందస్తుగా ఇండెంట్ పెట్టి సరఫరా తెప్పించుకోవాలన్నారు. పీఏసీఎస్‌తోపాటు ప్రైవేట్ షాపుల్లోనూ యూరియా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విక్రయ కేంద్రాల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రికార్డులను తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రతిరోజూ క్లోజింగ్ బ్యాలెన్స్ వివరాలు సమర్పించాలని మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని సూచించారు. అలాగే ఫెర్టిలైజర్ షాపులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ముందుగా వచ్చిన యూరియాస్టాక్‌ను పారదర్శకంగా రైతులకు అందించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ తో పాటు ఉద్యానవన శాఖ, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలోకి గుమ్మడిదల

### విజయవంతంగా పూర్తయిన వార్డుల విభజన.. విడుదలైన ఓటర్ల తుది జాబితా



ఓటర్ జాబితాను విడుదల చేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది దృశ్యం

**గుమ్మడిదల, జనవరి 2 ప్రభాతవార్త :** కొత్త మున్సిపాలిటీగా అవతరించిన గుమ్మడిదలలో రాబోయే ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఎన్నికల నిర్వహణకు కీలకమైన వార్డుల విభజన ప్రక్రియను అధికారులు విజయవంతంగా పూర్తిచేయగా, అదేసమయంలో ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేశారు. మున్సిపల్ కమిషనర్ దశరథం, అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 22 వార్డులు ఏర్పాటు చేయగా, వీటిలో పురుష ఓటర్లు 11,998 మంది, మహిళా ఓటర్లు 11,878 మంది, మొత్తం ఓటర్ల సంఖ్య 23,876 మందిగా నమోదైంది. ఈ సంఖ్యలు రానున్న ఎన్నికల్లో తీవ్ర పోటీకి సంకేతాలుగా మారనున్నాయి. గుమ్మడిదల ప్రధాన ప్రాంతానికి 7 వార్డులు (1, 2, 11, 12, 13, 14, 15) కేటాయించగా, దోమడుగు ప్రాంతానికి 4 వార్డులు (3, 9, 18, 19), అన్నారం ప్రాంతానికి 5 వార్డులు (4, 5, 6, 7, 8), బొంతపల్లి ప్రాంతానికి 5 వార్డులు(16, 17, 20, 21, 22) ఏర్పాటు చేశారు. అలాగే వీరన్నగూడెం ప్రాంతానికి ఒకే ఒక వార్డు (10) కేటాయించారు. ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయం ముందు ప్రజల పరిశీలనార్థం ఉంచారు. ఓటర్ల వివరాల్లో తప్పులు, చేర్పులు, తొలగింపులు ఉంటే నిర్దిష్ట గడువు లోపల సవరించుకునే అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు. కొత్త మున్సిపాలిటీగాఏర్పడిన గుమ్మడిదలలో ప్రతి వార్డు కీలకంగా మారడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. వార్డు విభజన పూర్తవడంతో అభ్యర్థుల ఎంపిక, రాజకీయ వ్యూహాలపై ప్రధాన పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది. ఇకపై వార్డుల వారీగా ప్రచారం, అభివృద్ధి హామీలు ఊపందుకో నున్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ వార్డు విభజన, ఓటర్ల జాబితా విడుదలతో గుమ్మడిదల మున్సిపల్ ఎన్నికలకు అధికారికంగా శుభారంభం అయినట్టేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్య పండుగకు గుమ్మడిదల సిద్ధమవుతుండటంతో మున్సిపాలిటీ అంతటా ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. మున్సిపల్ అధికారులు ఓటర్ల జాబితా పత్రాలను మున్సిపల్ కార్యాలయం ముందు ప్రదర్శించారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



ఓటరు జాబితా ముసాయిదాను విడుదల చేస్తూన్న కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 2, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పట్టణ పరిధిలోని 38 వార్డులకు సంబంధించిన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ జాబితాను మున్సిపల్ సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఇట్టి జాబితాను మున్సిపల్ కార్యాలయంలోనూ, సంబంధిత పోలింగ్ కేంద్రాల నోటీస్‌బోర్డ్‌లపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సాధారణ ప్రజలు, నమోదైన ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు, తదితర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు, క్లెయిమ్స్, సూచనలు ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీ లోపు తమ ఫిర్యాదులను సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ సూచించారు. ఓటర్ల తుది జాబితా ఈ నెల 10వ తేదీన ప్రకటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటి లోని 38 వార్డులలో మొత్తం 83,948 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 41,719 మంది పురుషులు, 42,221 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని కమిషనర్ తెలిపారు.

# ఉత్కంఠకు తెరదించిన మండల సర్పంచులు

### రెండుసార్లు వాయిదాపడిన ఎన్నిక.. ఎట్టకేలకు సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడిగా చంద్రం కృష్ణాగౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



సర్పంచుల ఫోరమ్ కౌడిపల్లి మండల అధ్యక్షుడు చంద్రం, పాలకవర్గాన్ని సన్మానించిన దృశ్యం

**కౌడిపల్లి, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల ప్రభుత్వం నిర్వహించగా, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుల ఎన్నిక సజావుగా జరిపి ఎంపికైన వారికి కాంగ్రెస్ ఆదిష్టానం ఘనంగా సన్మానంచేసిన విషయం విధితమే. అయితే రెండుసార్లు సర్పంచ్‌లు ఫోరం కౌడిపల్లి మండల అధ్యక్ష పదవికి పోటీ ఎక్కువ కావడంతో అధిష్టానం వాయిదాలు వేసినప్పటికి, మంగళవారం అధ్యక్ష పదవికిగల ఉత్కంతతకు సర్పంచులు తెర తొలగించారు. కౌడిపల్లిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన సర్పంచుల ఫోరమ్ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ మద్దతు సర్పంచులు ముగ్గురు, బిజెపి మద్దతు సర్పంచులు ముగ్గురు పాల్గొన్ని కౌడిపల్లి గ్రామ సర్పంచ్‌కే జైకొట్టారు. కాగా కౌడిపల్లి మండల సర్పంచుల పోరమ్ అధ్యక్షులతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులుగా బోయిని వీరయ్య, మాలోత్ రమేష్, ప్రధాన కార్యదర్శిగా గోల్ల శేఖులు యాదవ్, కోశాధికారిగా సాలే పద్మవెంకటేశం, సంయుక్త కార్యదర్శిగా కోదూరి రాములు, ప్రచార కార్యదర్శులుగా ధరావత్ రాజు, లక్ష్మికుమార్, కార్య వర్గ సభ్యులుగా మూడ్ ధన్‌సింగ్, దుర్గమ్మ నాగభూషణం, కాట్రోత్ శోభహరిసింగ్, కేతావత్ శ్యామిలి పరమ్‌లాల్, కుర్మ స్వప్నశేఖులు తదితరలను ఎన్నుకున్నారు. కాగా మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణాగౌడ్ మాట్లాడుతు మండలంలోని సర్పంచుల సమస్యలను త్వరగా పరిష్కరించడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చంద్రం కృష్ణాగౌడ్‌ను, పాలకవర్గాన్ని పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు కొడ శ్రీనివాస్‌గుప్తా, నాయకులు ఉడుత రాజు, నాండ్ల వెంకటేశంగుప్తా, కాంగ్రెస్ నాయకులు చంద్రం దుర్గాగౌడ్, ఓబలాషి సత్య నారాయణగౌడ్, పుండరీకంగౌడు, ఓ.రమేశ్‌గౌడ్, పోన్నం మనోహర్, కుర్మ లక్ష్మణ్‌యాదవ్, వీరేశం గౌడ్, దర్జి చంద్రం, కౌడిపల్లి గ్రామ వార్డు సభ్యులు, ఆయా గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.



ఎసిబికి చిక్కిన ఎస్ఐ రమేష్, వివరాలు వెల్లడిస్తున్న ఏసిబి డిఎస్పి

# ఎసిబికి చిక్కిన ఎస్ఐ రమేష్

### -మెదక్ ఎసిబి డిఎస్పి సుధాకర్

**రామచంద్రాపురం, జనవరి 2, ప్రభాతవార్త:** ఫిర్యాదు దారుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబి వల్లలో కొల్లూరు ఎస్ఐ ఎం.రమేష్ చిక్కున్నాడు. ఇందుకు సంబంధించి మెదక్ ఏసీబి డిఎస్పి సుధాకర్ పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించారు. డిఎస్పి సుధాకర్ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా సౌబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కొల్లూరు పోలీసు ఠాణాలో ఎస్ఐ విధులు నిర్వహిస్తున్న ఎం.రమేష్ 2025 అక్టోబర్ 17న పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని పట్టుకుని కేసు నమోదు చేశారన్నారు. కేసులో ఫిర్యాదుదారుడి పేరును తొలగించేందుకు ఎస్ఐ లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసిబిని ఆశ్రయించాడన్నారు. మొదటగా రూ. 30 వేలు డిమాండ్ చేసిన ఎస్ఐ డిసెంబరు 17న రూ.5 వేలు తీసుకున్నాడన్నారు. శుక్రవారం ఫిర్యాదుదారుడి నుంచి రూ. 20 వేలు లంచంగా తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారన్నారు. ఎస్ఐ రమేష్‌ను అరెస్టుచేసి హైదరాబాద్‌లోని అదనపు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపర్చనున్నట్లు పేర్కొన్నారు. భద్రత కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి పేరు గోప్యంగా ఉంచామన్నారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నంబరర్ 1064కు ఫోన్ చేయాలని, లేదా వివరాలు అందించాలని ఏసీబి డిఎస్పి సుధాకర్ పేర్కొన్నారు.

## వార్డెన్ కిషన్‌నాయక్ సస్పెన్షన్

**సిర్గాపూర్, జనవరి 2, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని ఎస్సీ వసతి గృహం వార్డెన్ కిషన్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెన్షన్ చేస్తూ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా ఉప సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. వసతి గృహం విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 1న సిర్గాపూర్-కడపల్ రోడ్డుపై ధర్నాకు పూనుకునేందుకు కారకులైన వార్డెన్ పి.కిషన్‌ను విధుల నుంచి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నిషేధిత మాంజా అమ్ముతున్నా పట్టించుకోని అధికారులు

**చిన్నకోడూరు, జనవరి 2, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలంలో కూర్చున్న మహిళకు చైనా మాంజా దారం తట్టుకొని చేతులకు తీవ్రగాయాలయ్యాయని, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తెలిపినా పట్టించుకోలేదని మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సందర్భంలో చిన్నపిల్లలుంటే పరిస్థితి ఊహించుకోవడానికి భయంకరంగా ఉంటుందని ఇలాంటి నిషేధిత చైనా మాంజాలను అమ్మే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## మొదలైన మోతిమాత జాతర ఉత్సవాలు

### -ధ్వజారోహణతో జాతరకు అంకురార్పణ

**జహీరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్యదైవం మోతి మాత జాతర ఉత్సవాలు శుక్రవారం మొదలయ్యాయి. మంగుడంపల్లి మండలం ఉప్పరిగూడెంలలో కొలువున్న మోతిమాత ఆలయంలో ఉదయం ధ్వజారోహణం చేసి జాతరను ప్రారంభించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల తాండాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో జాతరకు డప్పు వాయిద్యాలతో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు కేసు సింగ్ రాథోడ్, కార్యదర్శి పవన్‌రాథోడ్, నాయకులు మాజీ జడ్పీటిసి సభ్యులు కిషన్‌రావు పవార్, గోపాల్ యాదవ్, పాండు రాథోడ్, వినయ్ పవర్, టి బేస్ నాయకులు తులసిరాంరాథోడ్, గిరిజనులు పాల్గొన్నారు.



మోతిమాత జాతర ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

## వ్యక్తి అదృశ్యం

**నర్సాపూర్, జనవరి 2, ప్రభాతవార్త :** ఇంట్లో గొడవపడి ఒక వ్యక్తి అదృష్టమైన సంఘటన నర్సాపూర్ మండలంలోని రుస్తుంపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రంజిత్ కుమార్‌రెడ్డి కథనం ప్రకారం... రుస్తుంపేట గ్రామానికి చెందిన ఎరుకలి చిన్న పోచయ్య(62) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. కాగా ఈనెల 1న గురువారం భార్యాభర్తలు గొడవపడ్డారని తెలిపారు. దీంతో పోచయ్య టీవీ ఎక్సెల్ మోపెడ్ బైక్‌పై బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడన్నారు. రాత్రయినా ఇంటికి రాకపోయేసరికి భార్యతోపాటు కొడుకులు చుట్టుపక్కల, స్నేహితుల, బంధువులవద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. పోచయ్య ఇంట్లోనుంచి వెళ్లేటప్పుడు తెల్లని షర్టు ధోతి ధరించి ఉన్నాడని తెలిపారు. కుమారుడు సంజీవులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## ఇసుకను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**సిర్గాపూర్, జనవరి 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంతర్గాం గ్రామానికి చెందిన పందరి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారి మదన్ శుక్రవారం సీజ్ చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ఐ దాడి చేసి నిల్వ ఉన్న 10 టన్నుల ఇసుకను గుర్తించి సీజ్ చేశారు.



సీజ్ చేసిన అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక


ఛలో హైదారాబాద్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## 'ఛలో అసెంబ్లీని' విజయవంతం చేయాలి

**సిద్దిపేట రూరల్,జనవరి 2, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగాలు పదవీ విరమణ చేసి రెండేళ్ల గడిచినా నేటికి రిటైర్డ్ బకాయిలు రాకపోవడంతో విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సామాజికవేత్త బక్క జడ్సన్, రిటైర్డ్ ఎంప్లాయీస్‌వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పొన్న మల్ల రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఈనెల 5న రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ నిర్వ హించ తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు జిపిఎఫ్, జిఐఎస్,ఇఎల్ఎస్, కమిటేషన్, గ్రాట్యూటీ మొదలైన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విశ్రాంత ఉద్యోగాలకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డిపి.పిఆర్‌సి ఇవ్వడం లేద న్నారు. ఈనెల 5న హైదారాబాద్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ఛలో అసెంబ్లీకి వెళ్తామని, విశ్రాంత ఉద్యోగులు పెద్దఎత్తున్న తరలివచ్చి విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యో గులు మల్లారెడ్డి,శ్రీనివాస్, లింగారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్‌తోనే అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే


బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్న వార్డు సభ్యులు

**కొమురవెల్లి, జనవరి 2,ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కార్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని ఆ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గౌరాయిపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు వార్డు సభ్యులు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాంగ్రెస్ సర్కార్ పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రజాపాలన సాగిస్తుంద న్నారు. పార్టీలో చేరినవారిలో వార్డు సభ్యులు బొచ్చు రజిత కిషన్‌యాదవ్, బొచ్చు సంతోష్ సంపత్‌యాదవ్, దొంతరబోయిన బాబు, మాచర్ల యాద గిరి, తాడూరి బాబు, దొంతరబోయిన సౌందర్యబాబు, చంచల రాజవ్వ కనకయ్య ఉన్నారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవాలయ డైరెక్టర్ బొచ్చు ఎల్లయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు మాట్ల మురళి. పార్టీ నాయకులు బొచ్చు కనకయ్య, ఎం.డి.రేష్మవాల్రాద్రి, అంజిరెడ్డి, రాకేష్‌గౌడ్, సాయి కృష్ణ, శ్రీకాంత్, స్వామి, నవీన్, టి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టిపిటిఎఫ్ నేతలు

**నంగునూర్, జనవరి 2, ప్రభాతవార్త :** కంట్రిబ్యూటరీ పింఛన్ విధా నాన్ని తొలగించి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ అధికారిక మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని రాష్ట్ర సంపాదక వర్గ సభ్యుడు ఎస్.కనకయ్య డిమాండ్‌చేశారు. టీపీటీఎఫ్ నంగునూర్ మండల అధ్యక్షులు పొన్నమల్ల హరికృష్ణ అధ్యక్షతన నంగునూర్ మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డితో కలిసి శుక్రవారం టీపీటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్బంగా ఎస్.కనకయ్య మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలపై ప్రభుత్వం స్పందించి బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు టెట్ నుంచ మినహాయింపును కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ సీసీఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు సత్యనారాయణ, కె.రవి, అశోక్, త్రివిక్రశర్మ, గపూర్, సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, భాగ్యలక్ష్మీ, గణేష్, మంగ, రఫీక్, సీఆర్పీ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పందులతో ఇబ్బందులు పడుతున్నాం


ఎంపివోకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, జనవరి 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ఊరపందులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరపందులతో దుర్వాసన వెదజల్లడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. వారికి కేటాయించిన ప్రభుత్వ భూమిలో షెడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండల పరిషత్ అధికారికి గ్రామ పంచాయతీ పాలకవర్గంతోపాటు ప్రజలు తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ త్వరలో సమస్యకు పరిష్కార మార్గం చూపుతామన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు

**మర్కుక్, జనవరి 2 (ప్రభాతవార్త):** తహసీల్దార్ సరితను శుక్రవారం ఎర్రవల్లి గ్రామానికి చెందిన నాయకులు రాంమోహన్‌రెడ్డి, బిక్షపతి, స్వామి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈసందర్భంగా తహసీల్దార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


తహసీల్దార్ సరితను సన్మానిస్తున్న నాయకులు

# ఓటమిని జీర్ణించుకోలేక పంచాయతి ఫర్నిచర్ ధ్వంసం

### పాలక వర్గాన్ని భయభ్రాంతుకు గురి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.. సర్పంచ్ సిహెచ్ శిల్పనర్సింలు

**కొండపాక, జనవరి 2, ప్రభాతవార్త :** ఓటమిని జీర్ణించుకోలేక గ్రామ పంచాయతి ఫర్ని చర్‌ను కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేశారని సర్పంచ్ సిహెచ్.శిల్పనర్సింలు అన్నారు. శుక్రవా రం లకుడారం గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా తాను గెలిచి, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఓడి పోవడంతో ఓటమిని జీర్ణించుకోలేని లకుడారం గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయ కులు తనను ఇబ్బందుకు గురిచేస్తు తన ప్యానెల్ లో గెలిచిన వార్డు మెంబర్లను ఫోన్‌లలో బెదిరింపు లకు గురిచేస్తున్నారని అన్నారు.గురువారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పుట్టిన పుట్టినరోజు జరపడానికని చెప్పి గ్రామ పంచాయతి ఫర్నిచర్‌ను కావాలనే బయటపడేసి ధ్వంసం చేశా రన్నారు. అది గమనించిన సర్పంచ్ భర్త నర్సింలు తోపాటు వార్డు సభ్యులు అక్కడకు వెళ్లి ఎందుకు అలా చేసున్నారని అడగడంతో వారితో వాగ్వాదా నికి దిగి దాడి చేయడానికి ప్రయత్నించినట్లు అమె వివరించారు. తన గెలుపు కోసం కృషి చేసిన వారిపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇంకా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటుందని బెదిరిస్తూ మిమల్ని గ్రామ పంచాయతి లో అడుగు పెట్టనీయమని, మీరు గెలిచిన గెలవ నట్లేనని ఒకరుకాకపోతే మరొకరు మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తు, బెదిరిస్తూ అంతు చూస్తా మంటూ నానామాటలు అంటూ మాతో గొడవలకు దిగుతున్నారని తెలిపారు. సర్పంచు కుర్చీని, ఉప సర్పంచు కుర్చీని బయటపడేసి కాళ్లతో తంతు రేపు సర్పంచును, ఉప సర్పంచును ఇదే విధంగా తంతా మంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అమె వాపోయారు. పోలీసులు, అధికారులు స్పందించి న్యాయం చేయాలని అమె కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌తోపాటు పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేసిన గ్రామ పంచాయతి పర్నిచర్


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సత్తయ్య

## చదువుతోనే సంస్కారం : ఎంఈఓ బచ్చలి సత్తయ్య

**కొండపాక, జనవరి 2, ప్రభాతవార్త :** చదువుతోనే మనిషికి సంస్కారం అలవాడుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. శుక్రవా రం మంగోల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన క్యాలెండర్ ను అయన అవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ క్రమ శిక్షణతోపాటు చక్కని చదువు అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్కారం ఉన్న వ్యక్తులను సమాజం గౌరవిస్తుందన్నారు. చిన్నప్పటినుంచే పుస్తకాలను చదవడం అలవాటుగా చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు సత్యకృష్ణ, రాంప్రసాద్, సిఆర్‌పి సంతోష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి...


కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు

**కొండపాక, జనవరి 2, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండలం మాత్‌పల్లి గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్‌నాయకులు శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు సమక్షంలో, మాజీ సర్పంచ్ బచ్చలి మహిపాల్ అధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేర్చలేకపోవడంతో గ్రామం లోని ప్రజలకు మేము సమాదానం చెప్పలేకపోతున్నామని అందుకే బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు. కెసిఆర్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. 420 హామీలు ఇచ్చి నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి గద్దు కాలం మొదలైందన్నారు. కార్యక్రమంలో బ్యాగరి శ్రీనివాస్, చిరువేరు సుధాకర్, జంగిటి సుధాకర్, తోకల కనకరెడ్డి, ఉప సర్పంచ్ శెరుపల్లి లింగం, మామిడి కృష్ణగౌడ్, జుట్లు బాలయ్య, జంగిటి సాయిలు, బచ్చలి స్వామి, సిలివేరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### సావిత్రిబాయిపూలే జయంతిని...
## మహిళా టీచర్స్ డేగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం

**గజ్వేల్, జనవరి 2 (ప్రభాతవార్త):** అణగారినవర్గాలకు చదువు నేర్పించాలనే సదుద్దేశంతో మహాత్మజ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయిపూలేకు చదువు నేర్పగా సమాజంలో అణగారిన వర్గాల మహిళలకు చదువు చెప్పడం జరిగిం దని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జనవరి 3న సావిత్రిబాయిపూలే జయంతి సందర్బంగా ప్రభుత్వం మహిళా టీచర్స్ డేగా ప్రకటించి అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు సావిత్రిబాయిపూలే జయంతిని అధికారికంగా జరపకుండా వివక్ష పాటించి ఆమె త్యాగాలను గుర్తించకపోవడం దారుణమన్నారు.

## సిఐకి శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాలు అందజేత

**గజ్వేల్ టౌన్, జనవరి 2 (ప్రభాతవార్త):** భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాలు శుక్రవారం గజ్వేల్ సిఐ రవికుమార్‌కు భక్తిరత్న జాతీయ అవార్డుగ్రహీత, శ్రీరామకోటి భక్తసమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామ కోటి రామరాజు అందజేశారు. ఈసందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ శ్రీరామరక్ష స్తోత్రపారాయణ పుస్తకం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. రామ నామమే ప్రాణమని గత కొన్ని సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘమని కొనియాడారు.

## గ్రామ పరిపాలన అధికారుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సిద్దిపేట రూరల్, జనవరి 2, ప్రభాతవార్త:** జిల్లా గ్రామ పరిపాలన అధికా రుల(జీపీఓ) జిల్లా కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జీపీఓల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గ్రామ పరిపాలన అధికారుల సంఘం గౌరవాధ్యక్షులుగా ఆరుట్ల బాలయ్య, జిల్లా అధ్యక్షులుగా మద్దెల కమలాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మహిళా అధ్యక్షురాలిగా హుమేరా,ప్రధాన కార్యదర్శులుగా వి.కరుణాకర్, ఈదన్న, రవీందర్, ఉపాధ్యక్షులుగా నరసింహులు, కోశాధికారిగా వేణులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కారించారు. సమావేశంలో జంగని రాజు, గోదనగిరి కృష్ణ, దుర్సోజు మహేష్, అంబికల్లా అనందం, రాందేవ్, నరసయ్య, పిల్లి వెంకటేశం, తలారి రాజలింగం, రవి, ముద్దెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జీపీఓల నూతన కార్యవర్గం


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపిడివో, ఎంఈవో

## చేబర్తి పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

**మర్కుక్, జనవరి 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి గ్రామ ప్రాథమ పాఠశాలలో గ్రంథాలయాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఎంపిడివో విక్రమ్, ఎంఈవో వెంకటరాములు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయంలో విద్యార్థులకు సులభంగా విద్య నేర్చుకు నేందుకు గానూ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రంథాలయా నికి 600 పుస్తకాలతోపాటు నాలుగు టేబుల్, 4 బీరువాలు, తరగతి వారీగా రిజిస్టర్లు అందజేసినట్లు తెలిపారు. అలాగే ప్రీప్రైమరీ తరగతి గదికి లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ భీమా వారి ఆర్థిక సహకారం సుమారు 45వేలతో తరగతి గదిలో రంగురంగుల బొమ్మల పెయింటింగ్ వేయించడం జరిగింద న్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, డిస్టిక్ లయన్ గవర్నర్ అమర్నాథ్‌రావు, ఉపసర్పంచ్ శ్రీకాంత్, ప్రధానోపాధ్యా యుడు నర్సింలు, ఏఏపిసి చైర్మన్ అఖిల, ఉపాధ్యాయులు ఉమారాణి, జ్యోతి, శ్రీధర్, కమలాకర్‌రెడ్డి, రాణి, రూమ్ టు రీడ్ కో-ఆర్డినేటర్ పల్లె వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఉపసర్పంచ్ శ్రీకాంత్‌తో పాటు నూతన పాలకవర్గాన్ని ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం
### -టిఆర్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్


మాట్లాడుతున్న జ్యోతి పండాల్

**గజ్వేల్, జనవరి 2 (ప్రభాతవార్త):** బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ జ్యోతి పండాల్ పేర్కొన్నారు. శుక్ర వారం గజ్వేల్‌లో ఆమె మాట్లాడుతూ పార్టీ స్థాపించిన మూడు నెలల్లోనే 8 మంది సర్పంచ్‌లు, పలువురు వార్డు సభ్యులు గెలువడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో అన్నిస్థానాల్లో టిఆర్‌పి అభ్యర్థులను బరిలో దింపనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచే టిఆర్‌పి బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాజ్యాధికార పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.నర్సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి షాదుల్లా, యువజన విభాగం అధ్య క్షుడు జలగ అశోక్, ఆకుల అనిల్, మర్కంటి శ్రీనివాస్, అజీజ్‌పాషా, మల్కి సంపత్‌కుమార్, పరశురాం, మహిళా అధ్యక్షురాలు శ్వేత, రేణుక, పోచయ్య, రాములు, కిషన్, వెంకటేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో బాలమృతం, గుడ్లు పంపిణీ

**కొండపాక, జనవరి 2, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకో వాలని సర్పంచ్ గంగధర్ అన్నారు. శుక్రవారం బందారంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో అరోగ్యలక్ష్మి కమిటీలను ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల వయస్సు కలిగి బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బాలమృతం, గుడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా దుద్దెడ అంగన్ వాడి కేంద్రాల్లో సర్పంచ్ మిద్దె శివకుమార్ అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు శ్రీమంతాల చేసి వారికి గుడ్లు, పండ్లు, మిఠాయిలు అందించారు.

## కామ్రేడ్ ఎబి బర్ధన్ 10వ వర్ధంతి

**సంగారెడ్డి మునిసిపాలిటీ, జనవరి 2, ప్రభాతవార్త:** మతసామరస్యం, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు జీవితాంతం కృషి చేసిన గొప్ప కమ్యూనిస్ట్ నేత బర్ధన్ ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఏ. రెహమాన్ పిలుపు నిచ్చారు. సీపీఐ అగ్రనేత ఎబి బర్ధన్ 10వ వర్ధంతి సంధర్భంగా శుక్రవారం సంగారెడ్డి సీపీఐ జిల్లా కార్యాలయంలో బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఏ రెహమాన్ మాట్లాడుతూ దేశంలో మతతత్వ శక్తులు అధికారంలోకి రానివ్వకుండా లౌకిక శక్తులను ఏకం చేసి యుపీఏ 1 ప్రభుత్వం అధికారంలోకి తేవడంలో బర్ధన్ కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సి హెచ్.కాశినాథ్, సయ్యద్ సమద్, పాముల రమేష్,,లక్ష్మి ౖ,అహ్మద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## సిఎం రేవంత్‌రెడ్డి బూతు మాటలు మానుకో
### బిఆర్ఎస్ నేత జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్

**చిన్నకోడూరు, జనవరి 2,ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును విమర్శించడం అంటే ఆకాశంపైకి ఉమ్మినట్లుగా ఉంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. చిన్నకోడూరులో శుక్రవారం పార్టీ నాయకులు మేడికాయల వెంకటేశం, ఆడప దశరథంతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి నీ వల్గర్ భాష మార్చుకోవాలని హితువుపలికారు. సిఎం రేవంత్‌రెడ్డి తనస్థాయిని మరిచిపోయి వీధి రౌడీ లాగా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డాడు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం కట్టించి సాగునీరు,తాగునీరు అందిస్తున్న ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఇప్పటికైన సిఎం రేవంత్‌రెడ్డి బూతులు మానకుంటే తెలంగాణ ప్రజలు ప్రాణాలతోనే బొందపెడుతారని హెచ్చరించారు.

## ధర్మసాగరపల్లి సర్పంచ్‌కు సత్కారం


నూతన సర్పంచ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**కోహెడ, జనవరి 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ధర్మసాగరపల్లి గ్రామ నూతన సర్పంచ్ కరివేద చంద్రారెడ్డిని కోహెడ సాయిక్రిష్ణ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ కనగండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ త్వరలో గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసి పేదలకు వైద్య పరీక్షలు నిర్వహి స్తామన్నారు. సాయిక్రిష్ణ ఆసుపత్రి యజమాన్యం పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడపవద్దు : ట్రాఫిక్ సిఐ


వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ సిఐ మురళి

**గజ్వేల్ టౌన్, జనవరి 2 (ప్రభాతవార్త):** మద్యం తాగి వాహనాలు నడప వద్దని, నడిపి జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి సూచించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 25 మంది వాహనదారులకు శుక్రవారం గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని, మీరు మీ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతూ మొదటిసారి పట్టుబడితే రూ.10వేలు, రెండవసారి రూ.15వేలు జరిమానా కోర్టులో విధించడం జరుగుతుందని, అలాగే ఆరు నెలలపాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్‌చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్, రోడ్డు నిబం ధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్ ఎంపిడివోగా శ్రీనివాస్‌వర్మ


ఎంపిడివో శ్రీనివాస్‌వర్మను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**జగదేవ్‌పూర్, జనవరి 2 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ ఎంపిడివోగా శ్రీనివాస్‌వర్మ బాధ్యతలను చేపట్టగా శుక్రవారం ఎంపివో ఖాజామొయినొ ద్దీన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీనివాస్ వర్మ పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బందితో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లా డుతూ గ్రామాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొనకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీలో రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాంరెడ్డి, బాల్‌రాజు, నరేందర్, రాజ్‌గోపాల్, సతీష్, హరీష్, ఐలయ్య, సాయి బాబా, విక్రమ్, రమేష్, ప్రవీణ్, భాను, కృష్ణారెడ్డి, మమత పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో విద్యనభ్యసించాలి : సర్పంచ్

**జగదేవ్‌పూర్, జనవరి 2 (ప్రభాతవార్త):** విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ దిశగా పట్టుదలతో విద్యనభ్యసించాలని సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రైమరి పాఠశాల, ప్రభుత్వాసుపత్రి, పశువుల ఆసుపత్రి లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొంపల్లి మహేష్, అరుణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

## పతంగులను ఎగరేద్దాం-పక్షులను తిరగనిద్దాం

**-మండల ప్రజలకు ఎస్ఐ రవిగౌడ్ సూచన**

**కల్హేర్, జనవరి 2, ప్రభాతవార్త:**
సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని పతంగులను (గాలిపటాలను) ఎగురేసుకోవడంతోపాటు పక్షులను హాయిగా తిరగనిచ్చేందుకు హానికరమైన గాంజా పూతపూసిన నైలాన్, సింథటిక్ దారాలను వినియోగించకుండా ఉండాల్సిన అవసరం ఉందని, చైనా మాంజాను వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని కల్హేర్ ఎస్ఐ రవిగౌడ్ హెచ్చరించారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు పేర్కొన్నారు. చైనా మాంజాను నిల్వచేసినా, విక్రయించినా, రవాణాచేసినా, వినియోగించినా సెక్షన్ 5,15 ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద చర్యలు తప్పవన్నారు. చైనా మాంజాను ఎవరైనా వినియోగిస్తే, అమ్మితే, రవాణాచేస్తే 100కు లేదా పోలీసుతాణాకు సమాచారం అందించాలని ఎస్ఐ రవిగౌడ్ సూచించారు.

## ఆర్యవైశ్య మహిళలతో సమావేశం అయిన కార్పొరేటర్



ఆలయంలో ఆర్యవైశ్య మహిళాగ్రూపు సభ్యులతో సింధు ఆదర్శరెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 2, ప్రభాతవార్త:**
భారతీనగర్ డివిజన్ పరిధిలోని బాంబేకాలనీలో భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన మహిళా ఆర్యవైశ్య గ్రూపు ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సమావేశానికి కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం మహిళల నూతన గ్రూపును ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడిన మహిళాగ్రూపు సభ్యులకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రూపు మహిళలు ప్రతి మాసం సమావేశం అయి సామాజిక, ఆధ్యాత్మిక, సేవాకార్యక్రమాలతోపాటు మహిళల ఐక్యత, అభివృద్ధి దిశగా పనిచేయలని కార్పొరేటర్ సూచించారు. మహిళలు సంఘటితంగా ముందుకుసాగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మమిళా ఆర్యవైశ్య గ్రూపు సభ్యులు ధ్యానేశ్వరి, శ్రీలత, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## నేడు ఓల్డ్ ఆర్సీపురం జడ్పిహెచ్ఎస్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**-వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ పుష్పనగేష్**



వసంత వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న పుష్పనగేష్

**రామచంద్రాపురం, జనవరి 2, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పడి 75వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 3వ తారీఖున పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేస్తున్న పనులకు శుక్రవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ మండల విద్యాధికారి పిపి రాథోడ్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. వేడుకలు పసందుగా నిర్వహించేందుకు తగుచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిగురు శ్రీను, నాగరాజుగౌడ్, కృష్ణ, రామకృష్ణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రథమలక్ష్యం

**-గౌడ్‌గాం జన్వాడలో బోరును ప్రారంభించిన సర్పంచ్**



బోరును డ్రిల్ చేయిస్తున్న సర్పంచ్ శోభ అనిల్‌పటేల్

**నాగల్‌గిద్ద, జనవరి 2, ప్రభాతవార్త:**
గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యంగా పాలన సాగిస్తానని మండల పరిధిలోని గౌడ్‌గాం జన్వాడ గ్రామ సర్పంచ్ శోభ అనిల్‌పాటిల్ అన్నారు. శుక్రవారం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామంలో వేసిన బోరును పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. గ్రామస్థులు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలకు గురికాకుండా పాలన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అప్పారావు, నాయకులు గురుకొడ్డే, వైద్యనాథ్ పటేల్, జగుపాటి తదితరులు పాల్గొన్నారు.

## ఐడిఎ బొల్లారం పోలీస్‌స్టేషన్‌ను యథావిధిగా కొనసాగించాలి

**-ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి**



డిజిపికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 2, ప్రభాతవార్త:**
ఐడిఎ బొల్లారం పోలీస్‌స్టేషన్‌ను యథావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్‌చేశారు. శుక్రవారం డిజిపి శివధర్ రెడ్డిని కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతం దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో మినీఇండియా జనాభాకు నిలయంగా ఉందన్నారు. ప్రస్తుతం ఐడిఎ బొల్లారం పోలీస్‌స్టేషన్ సంగారెడ్డి జిల్లా పోలీస్‌పరిధిలో ఉందని, ఈ పిఎస్‌పరిధిని అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ కింద విలీనంచేస్తే, చాలా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈవిషయాలను పరిగణనలోకి తీసుకొని వెంటనే ఐడిఎ బొల్లారం పిఎస్‌ను విలీనం చేయకుండా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతం 1.5 లక్షలకుపైగా జనాభాకు సేవలు అందిస్తోందని, అమీన్‌పూర్‌తో విలీనం చేయడం వలన పోలీస్‌లపై అధిక భారం పడటమేకాకుండా, ఇక్కడ ప్రజలభద్రతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం బిజెపి అధ్యక్షులు కొత్వాల్ ఆనంద్‌కృష్ణరెడ్డి, నాయకులు భారత్‌చారిలు ఉన్నారు.

# వార్డెన్ తీరుపై మండిపడ్డ న్యాయమూర్తి

**సిర్గాపూర్, జనవరి 2, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎస్సీ వసతిగృహం వార్డెన్ కిషన్ నాయక్ తీరుపై నారాయణఖేడ్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ మంథని శ్రీధర్ మండిపడ్డారు. శుక్రవారం వసతిగృహాన్ని సందర్శించిన న్యాయమూర్తి శ్రీధర్ వార్డెన్ తీరుపై విచారణచేపట్టారు. గురువారంరాత్రి వసతిగృహంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు నిరసన వ్యక్తంచేసిన విషయంపై న్యాయమూర్తి ఆరాతీశారు. వసతిగృహంలోని రికార్డులను న్యాయమూర్తి తనిఖీ చేయగా ఏ ఒక్క రికార్డు పూర్తి సమాచారంతో లేకపోవడంతో న్యాయమూర్తి వార్డెన్ పని తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. న్యాయమూర్తి వెంట ఎస్ఐ మహేష్ ఉన్నారు.



వార్డెన్ తీరుపై మండిపడుతున్న న్యాయమూర్తి

**వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి...**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్...**
విద్యార్థులను మద్యంమత్తులో దూషిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎస్సీ వసతిగృహం వార్డెన్ కిషన్ నాయక్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూప్రకారం భోజనం అందించడం లేదని, వసతిగృహంలో కనీస సౌకర్యాలులేకుండా పోయాయన్నారు. విద్యార్థులు కాలకృత్యాలను తీర్చుకునేందుకు వసతిగృహం బయటకు పోవాల్సివస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వసతిగృహంలో నెలకొన్న సమస్యలపై జిల్లా అధికారి అఖిలేష్‌రెడ్డికి వినతిపత్రం అందచేసినా ప్రయోజనం లేకుండా పోయందని వాపోయారు. విద్యార్థులను చిత్రహింసలకు పాల్పడుతున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని లేకుండా పెద్దయెత్తున ఆందోళనచేస్తామని సతీష్ హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మండలనాయకులు సతీష్ పాల్గొన్నారు.

**సిర్గాపూర్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి...**

**-కొటారి నర్సింలు**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎస్సీ వసతి గృహంలో వార్డెన్ చిత్రహింసలతో విద్యార్థులు నిత్యం అల్లాడుతున్నారని, వార్డెన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డిమాండ్‌చేశారు. శుక్రవారం కెవిపియస్ బృందసభ్యులతో కలిసి నర్సింలు శుక్రవారం వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎస్ఐ మహేష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రావు పాటిల్‌లతో కలిసి విద్యార్థులతో సమావేశం అయ్యారు. వార్డన్ మద్యంసేవించి వసతిగృహానికి చేరుకుని విద్యార్థులను దూషిస్తూ దాడులు చేస్తున్న వార్డెన్ కిషన్‌నాయక్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడంలేదని, నీళ్లచారు, పురుగులు పట్టిన అన్నం వడ్డిస్తూ, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తచేశారు. విద్యార్థులు తమ కాలకృత్యాలను తీర్చుకునేందుకు వసతి గృహం బయటకు పోవాల్సిన దుస్థితి దాపురించిందని వాపోయారు. తాగినమత్తులో విద్యార్థులను వార్డెన్ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్ తీరుపై విచారణ చేసి సస్పెండ్ చేయలని డిమాండ్ చేశారు. వార్డెన్‌పై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని నర్సింలు హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు బాబుమోహన్, యాదగిరి, నర్సాగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థి సంఘాలను అడ్డుకున్న పోలీసులు...**
విద్యార్థులను చిత్రహింసలకు గురిచేస్తున్న వార్డెన్ కిషన్ నాయక్‌ను విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ డిమాండ్‌చేశారు. వసతిగృహం విద్యార్థులను కలిసి సమస్యను తెలుసుకునేందుకు వసతిగృహానికి వెళుతున్న విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ డిమాండ్‌చేశారు.

## గుట్ట జాతరలో ఎమ్మెల్యే



సరోజినమ్మ గుట్ట జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 2, ప్రభాతవార్త:**
ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమెల పరిధిలోగల సరోజినమ్మ గుట్ట ఆలయంలో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సరోజినమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈపాటికే ఆలయం వరకు సిసి రోడ్డును నిర్మించామన్నారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్‌రెడ్డి, ఒగ్గు సుచరిత కొమురయ్య, రాజ్‌కుమార్, ఆలయ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాను ఉపయోగిస్తే చట్టప్రకారం చర్యలు

**-కంగ్టి సిఐ వెంకట్‌రెడ్డి, ఎస్ఐ దుర్గరెడ్డి**



మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐ

**నారాయణఖేడ్, జనవరి 2, ప్రభాతవార్త:**
సంక్రాంతి పండుగకు గాలిపటాలతోపాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలి అని కంగ్టి సిఐ వెంకట్‌రెడ్డి, ఎస్ఐ దుర్గారెడ్డిలు అన్నారు. గాలిపటాలు ఎగరడం కోసం వినియోగించే గాంజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని, జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఈ చైనా మాంజాను నిల్వచేసినా, రవాణా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చైనా మాంజాను ఎవరైనా తయారు చేసినా లేదా అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లకుగాని, డయల్ 100కుగాని ఫోన్‌చేసి తెలపాలని ఎస్ఐ, సిఐ అన్నారు.

## బిఆర్ఎస్ ఫ్లెక్సీలను చించేయడం ప్రజాస్వామ్యంపై దాడి

**-బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శరెడ్డి**




బిఆర్ఎస్ న్యూ ఇయర్ ఫెక్సీలను చింపేసిన దృశ్యం

**రామచంద్రాపురం, జనవరి 2, ప్రభాతవార్త:**
నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకుని పటాన్‌చెరు, అమీన్‌పూర్, జాతీయ రహదారిపై బిఆర్ఎష్ ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ ఫ్లెక్సీలను అర్ధరాత్రి చించేయడం ప్రజాస్వామ్యంపై దాడిగా బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి ఖండించారు. రోడ్లపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలలో కేవలం బిఆర్ఎస్ ఫ్లెక్సీలనే తొలగించడం, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు చిత్రపటాలు ఉన్న ఫ్లెక్సీలపై దాడిచేయడం సరికాదని హెచ్చరించారు. ఫ్లెక్సీలను తొలగించిన, దాడిచేసిన వ్యక్తులను వెంటనే గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదర్శరెడ్డి డిమాండ్‌చేశారు.

## అటవీసంరక్షణపై శంషారెడ్డిపల్లితండాలో అవగాహన సదస్సు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ అధికారులు

**వెల్దుర్తి, జనవరి 2. ప్రభాతవార్త:**
అటవీసంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని శంషారెడ్డిపల్లితండాలో అటవీచట్టాలపై గ్రామస్థులకు అటవీశాఖ అధికారులు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా అడవికి నిప్పుపెట్టడం నేరమని, ఆప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా మంటలు పెట్టడం వల్ల వన్యప్రాణులను పర్యావరణానికి జరిగే నష్టాన్ని వివరించారు. అడవి జంతువులను వేటాడడం చట్టరీత్యా నేరమని అటువంటి పనులకు పాల్పడితే జైలుశిక్ష తప్పదని వారు హెచ్చరించారు. హాటోరి భూములను ఆక్రమించడం శిక్షార్హమని, అటవీసంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గణేష్, ఫారెస్ట్ శిక్షణ అధికారి శ్రీనివాస్, బీట్ అధికారి భరత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అటవీసంరక్షణలో తాము ఎప్పుడూ ముందుంటామని గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలి

**-వైద్య విధాన పరిషత్ అధికారులకు రామాయంపేట ప్రెస్ క్లబ్ వినతి**



సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

**రామాయంపేట, జనవరి 2, ప్రభాతవార్త:**
ఃరామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతూ టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి శ్రీనివాసశర్మ, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశంయాదవ్ శుక్ర వారం వైద్యవిధాన పరిషత్ రాష్ట్ర అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఆసుపత్రిని తనిఖీ చేసేందుకు వచ్చిన అధికారులను కలిసి ఇక్కడి దుస్థితిని వారు వివరించారు.

**ట్రామా, డయాలసిస్ సెంటర్‌లు అవసరం..**
రామాయంపేట పట్టణం నేషనల్ హైవే 44కు ఆనుకొని ఉండటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, క్షతగాత్రులను కాపాడటానికి తక్షణమే ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, ఈ ప్రాంతంలో 60 మందికి పైగా కిడ్నీ రోగులు ఉన్నారని, వారు డయాలసిస్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, తక్షణమే ఇక్కడ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

**ఆసుపత్రిలో ప్రధాన సమస్యలు..**
ప్రధానంగా రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడంతో గర్భిణులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆసుపత్రిలో ఐసియువిభాగం ఉన్నప్పటికీ, నిపుణులైన డాక్టర్లు, అవసరమైన పరికరాలు, జనరేటర్ లేక అది అలంకారప్రాయంగా మారిందని, ప్రెస్ క్లబ్ సభ్యులు, వైద్యాధికారులకు వివరించారు. డెంటల్ డాక్టర్ అందుబాటులో ఉన్నా, చికిత్సకు అవసరమైన పరికరాలు లేకపోవడంతో సేవలు అందడంలేదని తెలిపారు. ఎక్సరే మిషన్ ఉన్నప్పటికీ, ఫిల్మ్ అందుబాటులో లేకపోవడంతో రోగులను ప్రైవేట్ సెంటర్లకు పంపిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజె రాష్ట్రకమిటీ సభ్యులు డిజి శ్రీనివాస శర్మ, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం, జిల్లా కోశాధికారి ఊడెం దేవరాజ్, ప్రధాన కార్యదర్శి పటేరీ రాము, సభ్యులు గజ్జల రామచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ విఠల్

**చిలిపిచెడ్, జనవరి 2, ప్రభాతవార్త:**
జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల చిలిపిచెడ్‌లో టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్‌ను మండలవిద్యాధికారి విఠల్, కాంప్లెక్స్ హెచ్‌ఎం రమేశ్, ధనమూర్తి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్, సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, జిల్లా కోశాధికారి అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఆదినారాయణ, కోశాధికారి నాగమణి, రాష్ట్ర సోషల్‌మీడియా సభ్యులు యాదయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోబ్బి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రంజిత్, శంకర్‌సింగ్, మల్లేశం, రాజమల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాపన్నపేట, జనవరి 2, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాతలింగాయిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన అర్జున్ పీరమ్మ కుటుంబసభ్యులకు శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ సభ్యులు, కార్యకర్తలు రూ.15000/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ సిద్ధప్ప మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో లింగాయిపల్లి గ్రామసర్పంచ్ నిమ్మలగారి సిద్ధప్ప, ఉపసర్పంచ్ నీరుడి రాజు, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఇట్టబోయిన దస్తయ్య, సెక్రటరీ మాదగల్ల సిద్దిరాములు, వార్డు మెంబర్లు మాదగాళ్ల రామరాజు, ఇట్టబోయిన రాములు, పెద్దోళ్ల రవికుమార్, కార్యకర్తలు బెస్త యాదగిరి, లక్ష్మపురం మల్లేశం, పట్లోళ్ళ ఉమాకాంతరెడ్డి, నిమ్మళగారి రవి, నిమ్మళగారి సాయిబాబా, మాదగల్ల సాయిలు, భూపతి సాయిబాబా, చింతకాయల రమేశ్, భూపతి బ్రహ్మం, తుమ్మల దస్తయ్య, బెస్త ప్రవీణ్, పెద్దోళ్ల దుర్గయ్య, భూపతి రమేష్, నీరుడి భాగయ్య, కలాలి సాయగౌడ్, చింతకాయల రాజేందర్, మాదగల్ల శేఖర్, తుమ్మల రమేశ్, నీరుడి బ్రహ్మం, చింతకాయల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



పంచాయతీ పాలకవర్గానికి సన్మానం చేస్తున్న ఉపాధ్యాయ బృందం

**నర్సాపూర్, జనవరి 2, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోగల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్‌రాజు ఆధ్వర్యంలో రెడ్డిపల్లి గ్రామ నూతనసర్పంచ్ పద్మావతి అశోక్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ ఇంద్రతోపాటు వార్డుసభ్యులను, పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ పద్మావతి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ, ఈప్రాథమికపాఠశాలలో ఎటువంటి సమస్యలున్నా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అంతేగాక అందరికీ అందుబాటులో ఉండి, ఈపాఠశాలలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో మహేష్‌గౌడ్, నక్క ప్రభాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## వినూత్న కార్యశాలకు వేదికకానున్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ

**పటాన్‌చెరు, జనవరి 2, ప్రభాతవార్త:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సంసిద్ధంచేసే లక్ష్యంతో, శబ్దం నుంచి నిశ్శబ్దం వరకు, విజయం నుంచి ఆత్మపరిశీలన వైపు ఒక ప్రయాణం పేరిట ఈనెల 9న (శుక్రవారం) ఒకరోజు కార్యశాలను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కార్యశాల సమన్వయకర్త డాక్టర్ శ్రీకాంత్ గటాడి శుక్రవారం విడుదలచేసిన వెల్లడించారు. ప్రిన్స్‌టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్, స్వాస్థ్య హబ్‌లతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో టారో హీలర్, సంఖ్యాశాస్త్ర నిపుణురాలు, జీవితలక్ష్యం, మనస్తత్వ కోచ్, ఎనర్జీ వెల్నెస్ మెంటార్ లిప్పీ భల్లాతోపాటు ప్రిన్స్‌టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నవీన్‌కుమార్ కొట్టాక్కి ప్రధాన వక్తలుగా పాల్గొంటారని తెలియజేశారు. ఇందులోపాల్గొన్న విద్యార్థులంతా, ఏకాగ్రతను పెంపొం దించడానికి, పరధ్యానాలను నియంత్రించడానికి, నిర్ణయాలపై శక్తి ప్రభావాలను గుర్తించడానికి, తార్కికతను స్వీయ అవగాహనతో అను సంధానించడానికి తగిన నైపుణ్యాలను పొందనున్నట్టు డాక్టర్ శ్రీకాంత్ గటాడి వెల్లడించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకేతకి భ్రమరాంబామల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

**నర్సాపూర్, జనవరి 2, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలపరిధిలోని గొల్లపల్లిగ్రామంలోగల శ్రీకేతకి భ్రమరాంబికా సహిత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల నిర్వాహకులు వర్ష, కిరణ్‌గౌడ్‌లతో పాటుగ్రామ సర్పంచ్ ఉసిరికపల్లి లక్ష్మి, ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవరోజు అంగరంగవైభవంగా మల్లికార్జునస్వామికి అభిషేకం అఖండ దీపాలు జరుగగా, మధ్యాహ్నం దేవునిలగ్నం, అగ్నిగుండాలు కార్యక్రమాలతోపాటు సాయంత్రం బోనాలు బండ్ల ఊరేగింపు వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ ఉత్సవాల్లో వివిధ రాజకీయ నాయకులు పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు వర్ష, కిరణ్‌గౌడ్‌లతోపాటు గ్రామసర్పంచ్ ఉసిరికపల్లి లక్ష్మి, ఆంజనేయులుగౌడ్ మాజీ సర్పంచ్ బోయిని కృష్ణ, కొత్త రవీందర్‌గుప్త, విజయ్‌కుమార్‌గుప్త, ఉసిరికపల్లి కృష్ణగౌడ్, ఉదయ్‌గౌడ్, బాసంపల్లి రామాగౌడ్, రాజుగౌడ్, నవీన్‌గుప్త, గ్రామస్థులు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ అవకాశాలపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న సమీరా నజ్నీన్ తదితరులు

**నర్సాపూర్, జనవరి 2, ప్రభాతవార్త:**
నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కె.హుస్సేన్ పర్యవేక్షణలో వైస్ ప్రిన్సిపాల్ సమీరా నజ్నీన్ అధ్యక్షతన పోస్ట్‌గ్రాడ్యుయేట్ 2026పై నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.రమేష్, ఎండి కాజా ఆరిఫ్, డాక్టర్ అనిత, ఎ.శ్రీనివాస్, డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ చంద్రమౌళితోపాటు బోధన, బోధనేతర సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.